ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం 16 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


# జయవరం వద్ద రోడ్డు ప్రమాదం.. రేకుర్తి యువకుడు అక్కడికక్కడే మృతి



వేములవాడ, జూన్ ,15:ప్రజాజ్యోతి. వేముల వాడ పట్టణ శివారులోని జయవరం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కరీంనగర్ సమీపంలోని



# పెద్దపల్లికి మణిహారంగా బైపాస్ రోడ్డు

**టాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం**
**రూ.80 కోట్లతో నిర్మాణం.. ఏడాదిన్నరలో పూర్తి చేస్తాం: ..ప్రభుత్వ విప్ విజయరమణారావు**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 15 ప్రజాజ్యోతి;పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే బైపాస్ రోడ్డు నిర్మాణం చారిత్రాత్మక నిర్ణయమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం ఆర్అండ్‌బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియలో రైతులు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించిన నోటీసులను అధికారులు త్వరలోనే జారీ

# ఇంటర్ ఫస్ట్ ఇయర్ రాష్ట్ర ప్రథమ ర్యాంకర్‌కు జిల్లా కలెక్టర్ అభినందనలు



కరీంనగర్ బ్యూరో,జూన్ 15( ప్రజాజ్యోతి ) ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థిని కడారి రశ్మితను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రత్యేకంగా అభినందించారు.సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రశ్మి తకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఇంటర్మీడ ియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు సాధించడం విశేషమని కలెక్టర్ కొనియాడారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతోనే ఇలాంటి అసాధారణ విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరో హించాలని, జిల్లా పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని విద్యార్థినికి సూచించారు.

# రెండు రోజుల పాటు రైల్వే లెవల్ క్రాసింగ్ మూసివేత



## భూభారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు..

# చొప్పదండి నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఓటు వేసి గెలిపించిన చొప్పదండి నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటాను.



# అల్పాక్షరాలతోఅనాల్పార్థాన్ని సృష్టించడంలో మేటి మహాకవి శ్రీశ్రీ విక్కుర్తి లక్ష్మీనారాయ ప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ,జూన్,15:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణములోని అర్బన్ కాలోనిలో గలప్రాథమిక పాఠశాల లో శ్రీ శ్రీ వర్ధంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృతిలక్ష్మినారాయణ ఘనముగా నివాళులుఅర్పించారు .లక్ష్మి నారాయణ మాట్లాడుచు " ఆశ మనిషిని బతికిస్తుంది. అక్షరం మనసును కదిలిస్తుంది. తలుచుకుంటే ప్రపంచాన్ని శాసిస్తుంది. ఈ మాటలను అక్షరాలు నిజం చేసి చూపించిన మహాకవి శ్రీశ్రీ అని, శ్రీశ్రీ ప్రముఖ తెలుగు కవి, హేతువాది, నాస్తికుడు, విప్లవ కవిగా, సాంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా ప్రసిద్ధి చెందాడని, మహాప్రస్థానం అతని అత్యంత ప్రజాధరణ పొందిన రచనలలో ఒకటి అని, తెలుగు సాహిత్యంలో మహాప్రస్థానంతో నూతన ఒరవ డిని సృష్టించి, అభ్యుదయ విప్లవ కవిత్వానికి ఊపిరి పోసిన ప్రముఖ కవి, గేయ రచయిత శ్రీ శ్రీ అని, ఆయన కలం నుంచి జాలువారిన పాటలు, కవితలు సమాజంలో చైతన్యాన్ని మార్పులు తెచ్చాయని, ఏప్రిల్ 30, 1910న విశాఖపట్నంలో జన్మించారని, చిన్నతనంలోనే తల్లి మరణించడంతో సవతి తల్లి సుభద్రమ్మ వద్ద పెరిగారని, శ్రీశ్రీ వ్యవహారిక భాషోద్యమంలో పాలుపంచుకున్నారని, పాత్రికేయ వృత్తి లోకి అడిగిపెట్టి ఆంధ్రప్రభ పత్రికలో సబ్ ఎడిటర్ గా, ఆకాశవాణిలోనూ పనిచేశారని, చందోబద్ధమైన సాంప్రదాయ పద్యాల నుంచి బయటకు వచ్చి వచన కవిత్వంలో ఆయన రాసిన మహాప్రస్థానం తెలుగు సాహిత్యంలోనే ఒక మైలురాయిగా నిలిచిందని, 'పాడవోయి భారతీయుడా.. ఆడవోయి ఆంధ్రుడా' జగమంత కుటుంబం నాది' తెలుగువీర లేవరా' వంటి ఎన్నో అద్భుతమైన సినీ గేయాలను అందించారని, సమాజంలో పీడిత వర్గాల అభ్యున్నతికి తన కలాన్ని ఆయుధంగా మలిచిన ఈ మహాకవి జూన్ 15, 1983న తుది శ్వాస విడిచారని, చైతన్య మూర్తి శ్రీశ్రీ సదా చిరస్మరణీయుడు'అని పేర్కొన్నారు. ఈ కార్యక్రవంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా ఆసుపత్రిలో చర్మవ్యాధుల చికిత్సకు నూతన పరికరాలు

## – ఇకపై చర్మవ్యాధులకు మెరుగైన చికిత్స

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 15 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో చర్మవ్యాధుల చికిత్సకు అవసరమైన నూతన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవతో ఈ పరికరాలను ఆసుపత్రికి సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఈ పరికరాల ద్వారా చర్మంపై ఏర్పడే పులిపిరులు (వార్ట్స్), స్కిన్ ట్యాగ్‌లను సురక్షితంగా తొలగించడంతో పాటు ఇతర చిన్నపాటి చర్మ సంబంధిత సమస్యలకు కూడా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని వివరించారు. దీంతో జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీధర్ కోరారు. కొత్త పరికరాల ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



# తిమ్మాపూర్ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం

**తిమ్మాపూర్ జూన్ 15 ( ప్రజాజ్యోతి ):**-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో సోమవారం క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంతో తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఉచిత ఛాతీ ఎక్స్‌రే స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డమీది రామమూర్తి విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి మాట్లాడుతూరెండు వారా లకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న వారు తప్పనిసరిగా ఎక్స్‌రే పరీక్ష చేయించుకోవాలి. టీబీ వ్యాధిని త్వరగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు. టీబీ రోగులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి అని వ్యాధి నిర్ధారణ అయితే ఉచితముగా మందులు పోషణ భత్యం ప్రతి నెల వేయి రూపాయలు చికిత్స పూర్తి అయే వరకు ప్రభుత్వం అందజేస్తుంది అని తెలియ జేశారు. ఈ సందర్భంగా టీబీ నిర్ములన కు ప్రజాలందరితో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టీబీ రహిత తిమ్మాపూర్ గ్రామం నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరడమైనది.




టీబీని తరిమేద్దాం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ సూపర్ వైజర్ సదయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు ఎలాగందుల శ్రీనివాసు, ఎక్స్ రే రేడియోగ్రాఫెర్ శ్రీనివాస్,డార్క్ రూమ్ అసిస్టెంట్ గుర్రాల మల్లేశం, పంచాయతీ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డ్ సభ్యులు నగునూరి రజిత, బొర్ర వంశీ, ఆరోగ్య కార్యకర్తలు కవిత, నూతన, ఆశకార్యకర్తలు ఆడిచెర్ల రజిత, నాయిని రజిత,బొర్ర అనిత,అట్ల వనిత, కన్నం అంజలి, లింగంపల్లి సుజాత, బొబ్బిలి నిర్మల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయండి పల్లె నరసింహారెడ్డి

**ఇల్లంతకుంట జూన్ 15(ప్రజజ్యోతి)** మంగళవారం రోజున న రాజన్న సిరిసిల్ల జిల్లా మనకొండూర్ మండలంలోని అల్గునూర్ గ్రామం లోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ )పై అవగాహనా, కార్యక్రమం భారత రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు పై పోలింగ్ బూత్ స్థాయి అవగహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట శాసన సభ్యులు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మానకొ ండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ లు హాజరై దిశానిర్దేశం చేస్తారని తెలిపారుకావున మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసి లు, ఉప సర్పంచ్ లు,మాజీ ప్రజా ప్రతిని ధులు ,వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ కుటుం బ సభ్యులు,అందరు హాజరు అయి సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరారు

# జయవరం వద్ద రోడ్డు ప్రమాదం.. రేకుర్తి యువకుడు అక్కడికక్కడే మృతి



**వేములవాడ, జూన్ ,15:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ శివారులోని జయవరం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కరీంనగర్ సమీపంలోని రేకుర్తి గ్రామానికి చెందిన దానే రమేశ్ (30) తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం వేములవాడ శివారులోని జయవరం వద్ద అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని, ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రమేశ్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

## కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

**సైదాపూర్, జూన్ 15, (ప్రజా జ్యోతి)**



సైదాపూర్ మండలం, ఆకునూర్ గ్రామానికి చెందిన రైతు కోళ్ల రాజిరెడ్డి (52), తండ్రి నారాయణరెడ్డి, ఆర్థిక ఇబ్బందుల కారణ ంగా ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం, రాజిరెడ్డి ఈరోజు సోమవారం ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో తన వ్యవసాయ పొలంలోని బావి వద్ద గల మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనపై మృతుని భార్య కోళ్ల రేణుక పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తామని సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

## అన్ని దానాలకన్నా అన్నదానమే మిన్న

### – మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



సుల్తానాబాద్, జూన్ 15:( ప్రజా జ్యోతి) అన్ని దానాలకన్నా అన్నదానమే గొప్పదని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ అయిల రమేష్ పేర్కొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కొమ ౦రవెల్లి భాస్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం, స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాధాకృష్ణ, అయిల రమేష్ మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు దూరంగా ఉండి పేదలు, వికలాంగులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో సేవాభావం పెంపొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాశ్‌రావు (పెద్దన్న), మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లా వాసు శ్రీనివాస్, వొల్లాల రాజు, పెగడ పరశురాములు, ఏల్లే రాజు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్, రమేష్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల నుండే పార్టీ భలోపేతం.!

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం



కోనరావుపేట: జూన్.15(ప్రజా జ్యోతి) పల్లెల నుండియే కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి గ్రామ కమిటీలు వేస్తున్నామని కోనరావుపేట కా ంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం అన్నారు. కోనరా వుపేట మండలం శివంగళపల్లి గ్రామంలో గ్రామ శాఖ పార్టీ అధ్యక్షఎన్నికకు పార్టీ కోసం పని చేసే ఉత్సాహం ఉన్న ఆశవా హుళ నుండి దరఖాస్తులు సేకరించమని అన్నారు. పార్టీ అధిష్టా నం నిర్ణయించిన గ్రామ అధ్యక్షుని ఆధ్వర్యంలో పని చేయాలని కార్యకర్తలను కోరారు. అనంతరం సర్పంచ్ చైతన్య మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ ధర్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, మరియు వ్య వ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ అజీమ్ ఫాష లను శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్ర రవి, కర్ల రాజేశం,రాములు, రాజిరెడ్డి, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరుమార్పు పేరుతో మోసం..!

### – సీపీఐ నేతపై భూకబ్జా ఆరోపణలు
### – ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబం




పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 15 ప్రజాజ్యోతి; భూమి పేరుమార్పు చేస్తానని నమ్మబలికి వ్యవసాయ భూమిని అక్రమంగా తన పేరుపైకి మార్చుకున్నాడంటూ ఓ సీపీఐ నాయకుడిపై బాధిత కుటుంబం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనకు సంబంధించి పెద్దపల్లి పట్టణంలోని ఉదయ్‌నగర్‌కు చెందిన పెర్క శ్రవణ్‌కుమార్ కుటుంబ సభ్యులు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. బాధితుల వివరాల ప్రకారం, పెద్దపల్లి మండల పరిధిలోని రంగంపల్లి శివారులో సర్వే నంబర్లు 66/2, 66/3, 67లలో మొత్తం 1.28 ఎకరాల వ్యవసాయ భూమిని తమ తాత పెర్క హనుమయ్య 1983లో కొనుగోలు చేశారని తెలిపారు. అప్పటి నుంచి తమ కుటుంబమే ఆ భూమిని సాగు చేస్తూ కాస్తులో ఉందని, దీనికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు కూడా తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అయితే సర్వే నంబర్ 66/2లోని 16 గుంటల భూమి అనూహ్యంగా పెర్క రాములు, పెర్క నర్సయ్య పేర్లపైకి మారిందని తెలిపారు. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న సమయంలో తాండ్ర సదానందం అనే వ్యక్తి భూమిని తిరిగి తమ పేరుపైకి తెప్పిస్తానని హామీ ఇచ్చి, తమ తాత వద్ద తెల్లకాగితాలపై సంతకాలు తీసుకున్నాడని ఆరోపించారు. తరువాత భూమిని తమ పేరుపైకి మార్చకుండా, అందులో 8 గుంటలను తన పేరు మీదకు, మరో 8 గుంటలను పెర్క నర్సయ్య పేరు మీదకు పట్టా చేయించుకున్నాడని బాధితులు ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నిస్తే రాజకీయ పలుకుబడిని ఉపయోగించి బెదిరింపులకు పాల్పడుతున్నాడని, రాజీ పేరుతో రెండు, మూడు గుంటల భూమి ఇస్తామని ఒత్తిడి తెస్తున్నాడని వాపోయారు. ఈ నేపథ్యంలో తమ భూమిని తిరిగి తమ పేరుపై నమోదు చేయించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న తాండ్ర సదానందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సీపీఐ పార్టీ నాయకత్వం కూడా ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారిలో పెర్క శ్రవణ్‌కుమార్, పెర్క రాజేశం, పెర్క లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# నూతన అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలి

### – ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతర్ల కొమురయ్య డిమాండ్

సుల్తానాబాద్, జూన్ 15: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నూతన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించాలని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతర్ల కొమురయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో అంబేద్కర్ విగ్ర హం ఏర్పాటు కోసం గత ఆరు నెలలుగా పంచాయతీ కార్యద ర్శి, గ్రామ సర్పంచ్, పాలకవర్గానికి పలుమార్లు వినతులు అందజే సినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను గుర్తిస్తూ గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడం అవస ˇరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పం దించి విగ్రహ ఏర్పాటు కు తగిన స్థలాన్ని కేటాయించి సహకరించాలని కోరారు. లేకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.



## ఇంటర్ ఫస్ట్ ఇయర్ రాష్ట్ర ప్రథమ ర్యాంకర్‌కు జిల్లా కలెక్టర్ అభినందనలు

కరీంనగర్ బ్యూరో,జూన్ 15( ప్రజాజ్యోతి ) ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థిని కడారి రశ్మితను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రశ్మితకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకుగాను 469 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు సాధించడం విశేషమని కలెక్టర్ కొనియాడారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతోనే ఇలాంటి అసాధారణ విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని విద్యార్థినికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, రామడుగు సర్పంచ్ మొయిజ్, రామడుగు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# నాగారంలో మత్తు పదార్థాలతో పాటు మద్యపాన నిషేధం

– ఈరోజు నుండి అమలు. గ్రామపంచాయతీ పాలకవర్గ తీర్మానం.



కొనరావుపేట, జూన్.15(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో మత్తు పదార్థాల నియంత్రణ ప్రజారోగ్యం రోడ్డు భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసమే గ్రామపంచాయతీ పాలకవర్గం ముందడుగు వేస్తుంది. మంగళవారం ఈనెల 16 నుండి గ్రామ పరిధిలో అంబర్ గుట్కా మద్యం తదితర మత్తుపదార్థాల విక్రయాలను పూర్తిగా నిషేధించినట్లు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘించి విక్రయాలు నిర్వహించినట్లయితే వారిపై 30 వేల రూపాయల జరిమానా విధిస్తామని విక్రయించిన వారి సమాచారం తెలిపిన వారికి 10 వేల రూపాయల నజరానా అందజేస్తామని ప్రకటించారు. అలాగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గ్రామ పరిధిలో వాహనాలు నెమ్మదిగా నడపాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ట్రాక్టర్ ఇతర వాహనాలు గ్రామంలో ప్రయాణించే సమయంలో సౌండ్ సిస్టం నిలిపివేయాలని గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరియు ప్రభుత్వ స్థలాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన మత్తు పదార్థాల వినియోగం లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి పథంలో నడిపేందుకు గ్రామస్తులు సహకరించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం కోరారు. ఇందులో సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట జూన్ 15 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామ జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాల లో సోమవారం రోజు ప్రధానోపాధ్యాయురాలు రేవతి ఆధ్వర్యంలో పాఠశాలలు పున ప్రారంభం తో పాటు మొదటి రోజు తరగతులు ప్రారంభం కావాలని ఉద్దేశంతో రేపాక గ్రామ జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వీర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఈ రోజు రేపాక లో చదువుకున్న ఇద్దరు విద్యార్థులు మంచిగ చదివి బాసర ఐ ఐ ఐ టీ లో చదువుకోవడం జరుగుతుంది కాబట్టి రేపాక గ్రామ మరియు పరిసర గ్రామాల ప్రజలు తల్లి దండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం మంచి ఆలోచన చేసి మన రేపాక జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాల లో చదివివ్వాలని వారికి మంచి అనుభవం




కలిగిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మంచి విద్యా బోధన చేయడం జరుగుతుంది కాబట్టి ఇట్టి సౌకర్యాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు...ప్రధానోపాధ్యాయురాలు రేవతి... వీరారెడ్డి... మల్లికార్జున్..రామేశ్వర రెడ్డి.. అబ్రార్ హైమద్. మల్లయ్య.. మాధవి.. సుజాత..రాధ రాణి..తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని కలెక్టర్ కి వినతి



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 15 (ప్రజాజ్యోతి ) ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడి అరికట్టి,ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసి,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.రాష్ట్రంలో నేటి పాఠశాలలు పునః ప్రారంభం నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు అందించాలని అనేక పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నందున విద్యార్థులు చదువులకు ఆటంకం లేకుండా ప్రణాళికలు రూపొందించాలని, మధ్యాహ్న భోజనం ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.కరీంనగర్ జిల్లాలో,నగరంలో ప్రైవేట్ పాఠశాలల వారు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజుల పేరిట వేలాది రూపాయలు వసూలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా టెక్నో ,ఈటెక్నో , వరల్డ్,ఒలంపియాడ్, వంటి పేర్లతో ప్రచారం చేస్తున్నరూ , ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకున్నారని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకుండా విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా పాఠశాలలు నిర్వహణ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి బోయిని విష్ణువర్ధన్ పాల్గొన్నారు

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



కరీంనగర్ టౌన్, జూన్ 15( ప్రజాజ్యోతి ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బట్టి విక్రమార్క ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని ఉప ముఖ్యమంత్రి గా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లోగుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎం డి మిరాజ్,బత్తిని చంద్రా గౌడ్ ,మిర్యాల శ్రీధర్ రెడ్డి,లావుడ్య రంగ,జ్యోతి రెడ్డి, మాలోత్ మహాలక్ష్మి,షబానా,అస్తాపురం తిరుమల,అష్ఫక్ ఖురేషి,ముల్కల కవిత,యనుమల మంజుల,ఎండి నదీమ్,గుమ్మడి రాజ్ కుమార్,అనిల్,ఇమ్రాన్,పూసాల నారాయణ స్వామి,ఎండీ షహన్నా,ఎండి అనిఫ్ తదితరులు పాల్గొన్నారు

# బాలికపై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి.

## టీఆర్ఎస్ మండల బాధ్యురాలు: ఎండి,సల్మా



శంకరపట్నం: జూన్15 (ప్రజా జ్యోతి) ఖమ్మం జిల్లాలో బాలికపై అత్యాచారం చేసిన అత్యంత దారుణ ఘటనలో నిందితుడిపై వేగవంతమైన విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని,తెలంగాణ రక్షణ సేన మండల బాధ్యురాలు ఎండీ సల్మా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,, ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలిక వేసవి సెలవుల సందర్భంగా ఖమ్మంలోని రాపర్తి నగర్ ప్రాంతంలో ఓ అపార్ట్మెంట్లో నివసిస్తున్న తన తాత అమ్మమ్మల వద్దకు వచ్చింది.అదే అపార్ట్మెంట్లో నివసిస్తున్న 42 ఏళ్ల వ్యక్తి బాలికను పై అంతస్తుకు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు.ఈ ఘటన భయటపడుతుందని భయంతో బాలికను అపార్ట్మెంట్ పైనుంచి కిందకు తోసేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆమె తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుందని అంతర్గత అవయవాలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి అని పేర్కొన్నారు.ఈ ఘటనలో నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకోని కేసును వేగవంతంగా విచారించి బాధితురాలికి న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు.ఈ అమానుష ఘటనలను కుల,మత భేదాలకు అతీతంగా సమాజం మొత్తం ఖండించాలని మహిళలు,చిన్నారుల బాధ్యతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.

## నాగారం గ్రామంలో మహాదేవుని ఆలయంలో తహసిల్దార్ పూజలు.



**కొనరావుపేట, జూన్.15(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం నాగారంలోని ప్రసిద్ధి శ్రీ మహాదేవుని ఆలయాన్ని కోనరావుపేట తహసిల్దార్ వరలక్ష్మి తన కుటుంబ సమేతంగా సందర్శించి స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రోత్సవముల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు బ్రహ్మచారి, ఉప సర్పంచ్ కీర్తన తహసిల్దార్ ను శాలువాతో సన్మానించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన మహదేవుని ఆలయాన్ని సందర్శించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## అన్నదానం చేసిన అయ్యప్ప భక్తులు.....



**ఎల్లారెడ్డిపేట మపాల్గొన్నా జూన్ 15 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజున అమావాస్య సందర్భంగా కొత్త బస్టాండ్ ఆవరణలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నదానాన్ని నిర్వహించారు. ప్రతి అమావాస్యకు అన్నదానం చేపడుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చకిలం మధు గుప్తా, పందిర్ల శ్రీనివాస్ గురు స్వామి, బాపురెడ్డి కందుకూరి రవి , రాజు గుప్తా ,అల్లాడే ఆంజనేయులు గుప్తా ,గంట కిరణ్ కుమార్, రామోజీ శేఖర్ చారి ,దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రాచర్ల గొల్లపల్లిలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల పంపిణీ.....



**ఎల్లారెడ్డిపేట జూన్ 15( ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్య పుస్తకాలను గ్రామపంచాయతీ సర్పంచి కొండ రమేష్ పాలకవర్గ సభ్యులు మహిళా సంఘం సభ్యులు గ్రామస్తులు కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు .నూతన సంవత్సరం రోజునే పుస్తకాలు పంపిణీ చేయడం ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, వార్డు సభ్యులు ప్రధానోపాధ్యాయులు మురళీధర్ సమైక్య సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్దపల్లికి మణిహారంగా బైపాస్ రోడ్డు

### టాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం
### రూ.80 కోట్లతో నిర్మాణం.. ఏడాదిన్నరలో పూర్తి చేస్తాం: ..ప్రభుత్వ విప్ విజయరమణారావు

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 15 ప్రజాజ్యోతి;**పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే బైపాస్ రోడ్డు నిర్మాణం చారిత్రాత్మక నిర్ణయమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం ఆర్అండ్బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియలో రైతులు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించిన నోటీసులను అధికారులు త్వరలోనే జారీ చేయనున్నట్లు వెల్లడించారు. బైపాస్ రోడ్డు అందుబాటులోకి వచ్చిన తర్వాత భారీ వాహనాలు పట్టణంలోకి ప్రవేశించాల్సిన అవసరం ఉండదని, దీంతో ట్రాఫిక్ రద్దీతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి బైపాస్



రోడ్డు నిర్మించాలని ప్రజలు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నప్పటికీ గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యాయని, ఏడాదిన్నరలోగా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో బొద్దుల గంగయ్య, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఆర్అండ్బీ అధికారులు, కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీశ్, అమ్రేష్, కాంగ్రెస్ నాయకులు మందల సత్యనారాయణరెడ్డి, ఆరె సంతోష్, కట్కూరి సుధాకర్‌రెడ్డి, అరుకుటి ఈసంతోష్, కారింగుల రమేష్, పూదరి మహేందర్, ఓడ్నాల రమేష్, తిర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు రైల్వే లెవల్ క్రాసింగ్ మూసివేత

### ..పెద్దపల్లి--కునారం మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం
### ...ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని రైల్వే శాఖ సూచన



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 15 ప్రజాజ్యోతి;** పెద్దపల్లి--కునారం రహదారిపై ఉన్న రైల్వే లెవల్ క్రాసింగ్ నంబర్--39ను అత్యవసర ట్రాక్ మరమ్మత్తు పనుల నిమిత్తం రెండు రోజుల పాటు మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, పెద్దపల్లి యార్డు సమీపంలోని కిలోమీటర్ 292/32-34 మధ్య ఉన్న లెవల్ క్రాసింగ్ వద్ద ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు. ఈ పనులు జూన్ 16వ తేదీ ఉదయం 6 గంటల నుంచి జూన్ 17వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ కారణంగా సంబంధిత లెవల్ క్రాసింగ్‌ను రోడ్డు రవాణాకు పూర్తిగా మూసివేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. రైల్వే శాఖ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, తహసీల్దార్, పోలీసు శాఖ, ఆర్టీసీ, లారీ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్, ఆటో అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత గ్రామ పంచాయతీలకు సమాచారం అందజేసింది. మరమ్మత్తు పనుల కారణంగా ప్రజలకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని రైల్వే అధికారులు తెలిపారు.

# కోర్కల్ ఇసుక క్వారీలో డీజిల్ చోరీ.. మిషన్ ఆపరేటర్‌పై కేసు నమోదు

**వీణవంక, జూన్ 15 ( ప్రజాజ్యోతి )** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలోని ఇసుక క్వారీలో డీజిల్ చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. క్వారీలో పనిచేస్తున్న మిషన్ ఆపరేటర్ యజమానికి తెలియకుండా గత కొన్ని రోజులుగా మిషన్ల నుంచి డీజిల్ తీసి మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు గ్రామస్తులకు విక్రయించినట్లు గుర్తించారు. సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో క్వారీ ఇన్‌చార్జ్ అప్రమత్తమై మిషన్ ఆపరేటర్‌ను డీజిల్‌తో సహా పట్టుకున్నాడు. అనంతరం వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయాన్ని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి వెల్లడించారు. క్వారీ యజమానికి నష్టం కలిగించే విధంగా డీజిల్‌ను అక్రమంగా విక్రయించిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. నిందితుడిపై



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్.
## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
## ఓటు వేసి గెలిపించిన చొప్పదండి నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటాను.
## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**గంగాధర జూన్ 15: (ప్రజా జ్యోతి):** చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం వెంకటయ్యపల్లి ఎల్కే గార్డెన్ లో నిర్వహించిన చొప్పదండి నియోజకవర్గం కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకు అప్పగా మార్చాలని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరిస్తే ఉరే అని, రైతులు వరి సాగు చేయొద్దని చెప్పాడని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాడని పేర్కొన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చొప్పదండి నియోజకవర్గం లోని 3500 ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చినట్లు, మరో 2500 ఇండ్లను కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తున్నట్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. గత పది ఏళ్లలో చొప్పదండి నియోజకవర్గం లో అభివృద్ధి జరగలేదని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చొప్పదండి మండలానికి ఇంటిగ్రేటెడ్ కళాశాల, రామడుగు మండలానికి అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్, గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల, బోయిన్పల్లి మండలానికి మినీ స్టేడియం, కొడిమ్యాల మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంకి 35 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ భూసేకరణ కోసం 23. 5 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. గంగాధర మండలం నారాయణపూర్ గ్రామ రైతులపై తాను కేసులు పెట్టించినట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, అక్కడ కేసులు పెట్టింది టిఆర్ఎస్ మహిళా నాయకురాలని, కేసులు నమోదయింది బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైనేనని పేర్కొన్నారు. పూడూరు, గంగాధర చొప్పదండి లో ధర్నాలు చేసినప్పుడు కేసులు నమోదు కాలేదని గుర్తు చేశారు. నారాయణపూర్ కుడికాల నిర్మాణం పూర్తయితే మేడిపల్లి సత్యం కు ఎక్కడ పేరొస్తుందోనని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్ర పన్నుతున్నారని, వారిని కుట్రలు పండిన కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నిలుపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బూతు లెవెల్ సమావేశ పరిశీలకుడు నమిండ్ల శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, టిపిసిసి సభ్యుడు గోగురి మహిపాల్ రెడ్డి,ఆరు మండలా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జవ్వాజి హరీష్, మంత్రి మహేందర్, కొమ్మనబోయిన సువిన్ యాదవ్, గోగురి నాగభూషణ్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రోమల రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోల రమేష్ ,కరీంనగర్, సిరిసిల్ల బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, కూస రవీందర్, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు వెలిచాల తిర్మల్ రావు, రాజ నరసింగరావు ,మార్కెట్ కమిటీ చైర్మన్లు పోత్తూరి మహేష్, బోయిని ఎల్లేష్ యాదవ్, బొమ్మరవేణి తిరుమల, జాగరిపు రజిత, మరియు సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బూతులు ఏజెంట్స్ పాల్గొన్నారు.

# ఆక్సిడెంట్ కేసులో డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష

**సుల్తానాబాద్, జూన్ 15:( ప్రజా జ్యోతి )** నిర్లక్ష్యంగా వాహనం నడిపి యువకుడి మృతికి కారణమైన డ్రైవర్‌కు సుల్తానాబాద్ న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష విధించింది. 2017లో జరిగిన ఈ రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించిన కేసులో నిందితుడు చిలుక సురేష్‌ను దోషిగా తేల్చిన సుల్తానాబాద్ మెజిస్ట్రేట్ దుర్గం గణేష్ ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.పోలీసుల వివరాల ప్రకారం, 201 లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సుల్తానాబాద్ ఎస్సై బి. జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం సేకరించిన ఆధారాలు, సాక్ష్యాల ఆధారంగా నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టులో విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తరఫున సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడు ప్రమాదానికి బాధ్యుడని నిర్ధారించి శిక్ష విధించింది. కేసు విచారణలో ప్రభుత్వ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన ఏపీపీ శ్యాంప్రసాద్ రావు, అలాగే కేసు పురోగతికి సహకరించిన కోర్టు కానిస్టేబుల్ దేవరాజు సేవలను అధికారులు అభినందించారు.



ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తు లోనూ ప్రజలకు న్యాయం జరిగేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు

# ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఎంపీ నిధుల ద్వారా బోరు మంజూరు.



**కోనరావుపేట, జూన్.15(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిధుల ద్వారా గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో బోరు వేయించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ కు వచ్చే ప్రజలకు వివిధ సామాజిక కార్యక్రమాలకు హాజరయ్యే వారికి త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇది నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ బోరు మంజూరుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ ,గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు కొమ్ము తిరుపతి, మల్ల బోయిని విజయ్, వార్డు సభ్యులు నగేష్ ,ఎస్సీ కమ్యూనిటీ సభ్యులు గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలానికి రెండో విడత ఇందిరమ్మ ఇల్లు 230 మంజూరు....

**ఎల్లారెడ్డిపేట జూన్ 15 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత 230 మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. .ప్రతి గ్రామ పంచాయతీకి రెండవ విడత బీద బలహీన వర్గాల వారికి ఎల్లారెడ్డిపేట 42,వెంకటాపూర్ 15 ,తిమ్మాపూర్ 10,నారాయణపూర్ 15,గొల్లపల్లి 22 ,బొప్పాపూర్ 21 ,బండ లింగంపల్లి 18,వివిధ గ్రామపంచాయతీలో మంజూరు చేశారు .వారికి అందజేయనున్నట్టు ప్రభుత్వ సర్వే చేసి మంజూరు చేస్తామని తెలిపారు.

# బెలూన్లతో విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



**చొప్పదండి, జూన్ 15 (ప్రజా జ్యోతి):** పాఠశాలల పునః ప్రారంభాన్ని పురస్కరించుకొని చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బెలూన్లతో పాఠశాలను అలంకరించి, విద్యార్థులకు చాక్లెట్లు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులు, విశాలమైన క్రీడా ప్రాంగణం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్నిసద్వినియోగపరచుకోవాలని అలాగే ప్రైవేటు పాఠశాలలవిద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, పుష్పలత, శారద, షరీఫ్, వీరేందర్,కే. శారద, సమత, కృష్ణ, లక్ష్మి, శ్రీలత,హరిత, అరుణ శ్రీ, సుమ, శేఖర్, వేణుమాధవ్, సుదర్శన చారి సి ఆర్ పి లు అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు



ముస్తాబాద్, జూన్ 15 సోమవారం రోజు ఉదయం 11 గంటల సమయంలో తుర్కపల్లి మానేరు వాగులో అక్రమంగా ఇసుక తవ్వి రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఒక ట్రాక్టర్ పేరుపై డీడీ చెల్లించి, మరో ట్రాక్టర్‌కు నకిలీ నంబర్ ప్లేట్ అమర్చి తుర్కపల్లి మానేరు వాగులోకి వెళ్లి అక్రమంగా ఇసుక నింపుకొని ముస్తాబాద్ వైపు తరలిస్తుండగా, పోతుగల్ గ్రామం వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు యజమానిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమానికి సిద్ధం కావాలి ;

**త్వరలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సును సమావేశం విజయవంతం చేయండి; వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపు ;**




కొత్తపల్లి /జూన్ 15 ,( ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్రంలో వార్డు సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త ంగా భారీ ఉద్యమం నిర్వహించాలని కరీంనగర్ నగరంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలో వార్డు సభ్యులకు ఇస్తున్న గౌరవ వేతనం తక్షణమే అమలు చేయాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది వార్డు సభ్యులకు ఇన్సూరెన్సు ప్రత్యేకంగా ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పంచాయతీరాజ్ ట్రిబునల్ చైర్మన్ ప్రభుత్వ విప్ లు , వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసి రాష్ట్రస్థాయిలో ఉద్యమం నిర్వహించాలని తెలిపారు. ఈనెల 18న రాష్ట్ర స్థాయి సదస్సును సమావేశమును జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జగిత్యాల పెద్దపల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం..

### – బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ధర్మారం,జూన్ 15(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలం నందిమేడారం గ్రామ బైపాస్ ప్రాంతంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతు పనులు నిర్వహిస్తున్న సమయంలో గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ కట్ట అశోక్ విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటనపై బాధ్యులైన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బీజేపీ ధర్మపురి నియోజకవర్గ ఐటీ సెల్ కన్వీనర్ కొక్కుల బాలకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు ఫిర్యాదు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యుత్ శాఖ అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ఆరోపించారు. ప్రమాదంలో కట్ట అశోక్ తీవ్రంగా గాయపడి, అతని శరీరంలోని పలుచోట్ల కాలిన గాయాలు అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడని, బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు. ప్రమాదానికి కారణమైన విద్యుత్ శాఖ ఏఈ, ఏడీఈ, డీఈ, ఎస్ఈలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత



కుటుంబానికి ప్రభుత్వం, విద్యుత్ శాఖ తరపున తక్షణ ఆర్థిక సహాయం అందించి, మెరుగైన వైద్యం కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు పనుల సమయంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ఘటనపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కర్రె లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిలివేరి మాణిక్యం,రేవెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంపై పదేళ్ల వివాదం..!

**– కోర్టు కేసు వివరాలు వెల్లడించాలని గ్రామస్తుల డిమాండ్**

**– కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు**



చిగురు మామిడి/జూన్ 15, ప్రజా జ్యోతి చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణకు సంబంధించి గత పదేళ్లుగా కొనసాగుతున్న వివాదంపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు, సమాఖ్య సంఘాల నాయకురాళ్లు కోరారు. ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణ విషయంలో రెండు గ్రూపుల మధ్య వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా గ్రామ పంచాయతీ, వివిధ సంఘాల ప్రతినిధులు సమావేశమై స్థానిక మహిళల చేత వంట బాధ్యతలు నిర్వహించాలని గతంలో ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. అయితే ఈ వ్యవహారానికి సంబంధించి గతంలో ఒక బృందం న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ, కేసు వివరాలు, తీర్పు ప్రతులు, కోర్టు నుంచి వచ్చిన లేఖలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జయప్రద,గ్రామస్తులకు వెల్లడించడం లేదని ఆరోపించారు. పలు మార్లు వివరణ కోరినా స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నారు. కోర్టుకు సమర్పించిన పత్రాల్లో అసలు గ్రూపు సభ్యుల పేర్ల స్థానంలో ఇతరుల పేర్లు నమోదు చేసినట్లు అనుమానాలు ఉన్నాయని, సమైక్య సంఘాల నాయకులు, గ్రామస్తులు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పేర్ల మార్పులు జరిగి ఉంటే వాటికి బాధ్యులు ఎవరో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన నిర్వహణలో ఉన్న నిర్వాహకులను తొలగించి అర్హత కలిగిన కొత్త వ్యక్తులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో ప్రశాంత వాతావరణం నెలకొని విద్యార్థుల విద్యకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు మారెళ్ల లక్ష్మి, కముటం లీల, బురికి భాగ్యలక్ష్మి, మారెళ్ల అనూష, బురికి స్వరూప తదితరులు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు సమర్పించారు. కోర్టు కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను గ్రామ పంచాయతీ, గ్రామస్తులకు అందుబాటులో ఉంచడంతో పాటు వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గ్రామస్తుల ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు ఆసక్తికరంగా మారింది.

## నాగారం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.

### సర్పంచ్ అప్పల నాగభూషణం.

కొనరావుపేట, జూన్ 15(ప్రజాజ్యోతి)కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ అప్పల నాగభూషణం ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేసి వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు మంచి విలువలను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్ , జూన్ 15(ప్రజాజ్యోతి ):- కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు.?కార్యాలయ ఆవరణలో రూ. 1.39 లక్షల అంచనా నిధులతో ఇటీవలే ప్రారంభించిన నూతన భవన పై అంతస్తు నిర్మాణ పనులను కమిషనర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యత, పనుల పురోగతిపై అధి కారులతో చర్చించారు.?నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేన ని ?పై అంతస్తు భవన నిర్మాణ పనులను ఎలాంటి రాజీ లేకుండా, నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను, కాంట్రాక్టర్లను కమిషనర్ ఆదేశించారు. వీటితో పాటు కార్యాలయ ఆవరణలో నిర్మించ తలపెట్టిన ఆరోగ్య కేంద్రం షెడ్ల నిర్మాణం, పేవర్ బ్లాక్స్ ఏర్పాటు



పనులను కూడా తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు.?"కార్యాలయ ఆవరణలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు.అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని హెచ్చరించారు కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్, డీఈలు లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఏఈ సతీష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు..



## – జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,జూన్ 15 (ప్రజాజ్యోతి ) భూభారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో భూభారతి, సాదాబైనామా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, పరిష్కార ప్రక్రియల పురోగతిపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తహసీల్దార్లు దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును బాధ్యతా యుతంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సీసీఎల్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత రికార్డులు, ఆధార పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని పేర్కొన్న కలెక్టర్, పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ సేవల కోసం కార్యాలయాలకు వచ్చే రైతులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, కరీంనగర్ ఆర్డీవో శర్మిల, హుజూరాబాద్ ఆర్డీవో జల కుమారి నాయక్ వాడి కలెక్టరేట్ డీ సూపరింటెండెంట్ మోబిన్‌తో పాటు పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# హెలిప్యాడ్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి..

## – జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ బ్యూరో,జూన్ 15( ప్రజాజ్యోతి )ూతన కలెక్టరేట్ భవనం వెనుక భాగంలో ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ నిర్మాణంపై సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో ఏవియేషన్, పోలీసు, ఆర్ అండ్ బి, రెవెన్యూ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ నిర్మాణ పనులపై అధికారులతో చర్చించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. హెలిప్యాడ్ నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని పరిశీలించినట్లు సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎం పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను శాఖల వారీగా సమీక్షిస్తూ పర్యటన విజయవంతం అయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, ఏవియేషన్ అధికారి హరీష్, కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహాచారి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల కు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శ.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. గంగారం . మీర్జంపేట్ తదితర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. సోమవారం పరామర్శించి. సంతాపం వెలబుచ్చారు .ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం. ఉప సర్పంచ్ మేడి అశోక్.బండ మల్లారెడ్డి .ఉయ్యాల స్వామి తదితరులు ఉన్నారు.

## మేలకుంట శిఖం చెరువును కబ్జా నుండి రక్షించాలి




**కరీంనగర్ టౌన్, జూన్ 15 (ప్రజాజ్యోతి )**
– కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సీతారాంపూర్ శివారులో గల 'మేలకుంట చెరువు శిఖం' ప్రభుత్వ భూమిని (సర్వే నెం. 71) అక్రమ కబ్జాల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కామెర బద్రినేత తో కలసి సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కు వినతిపత్రం అందజేశారు.. చెరువు పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేసి, ఎఫ్.టి.ఎల్ (ఖీూ), బఫర్ జోన్ హద్దులను ఏర్పాటు చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులను ఆదేశించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ, సర్వే నెం. 71 లోని మేలకుంట శిఖం ప్రభుత్వ భూమి (మొత్తం విస్తీర్ణం: 13 ఎకరాల 26 గుంటలు) భారీగా కబ్జాకు గురవుతున్న విషయమై నగర ప్రజల తరఫున కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ చెరువు శిఖం భూమిని ఆక్రమించి, పక్కనే ఉన్న పట్టా సర్వే నెంబర్లను చూపిస్తూ, తప్పుడు పత్రాలతో మున్సిపాలిటీ నుండి అనుమతులు పొంది అక్రమంగా ప్రైవేట్ భవనాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. అధికారిక నివేదికలను బేఖాతరు చేస్తూ కబ్జాలు: గతంలో (తేది 22-12-2023 న) డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి, చొప్పదండి, కరీంనగర్ రూరల్ సర్వేయర్లు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. దాదాపు 40 మందికిపైగా అక్రమార్కులు ఈ ప్రభుత్వ భూమిని ఆక్రమించి రెసిడెన్షియల్ భవనాలు, ఫంక్షన్ హాళ్లు, విద్యాసంస్థల భవనాలు, బేస్మెంట్లు నిర్మించారని =ఙూ గారి స్పష్టమైన నివేదిక ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంకా పెద్ద పెద్ద భవనాలు, రోడ్లు నిర్మిస్తూనే ఉన్నారని అన్నారు. చెరువు, నాలాలు కబ్జాకు గురికావడంతో స్వల్ప వర్షానికే ఆర్టీసీ వర్క్షాప్ దగ్గర ఉన్న సూర్యనగర్ కాలనీ పూర్తిగా జలమయమవుతోంది తెలిపారు. కరీంనగర్ - జగిత్యాల ప్రధాన రహదారి చెరువును తలపిస్తూ, ట్రాఫిక్ స్తంభించి స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని, మేలకుంట చెరువును రక్షించి నగర ప్రజలకు ఊరట కలిగించాల్సిందిగా ఫార్వర్డ్ బ్లాక్ తరఫున డిమాండ్ చేశారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే

### - విద్యుత్ షాక్‌తో అశోక్ పరిస్థితి విషమం



**ధర్మారం,జూన్15(ప్రజాజ్యోతి న్యూస్):**ధర్మారం మండలం నందిమేడారం గ్రామ శివారులోని బైపాస్ రోడ్డుపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన కట్ట అశోక్ (34) విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. సోమవారం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.స్థానికుల కథనం ప్రకారం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పనులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో అశోక్ షాక్‌కు గురై తీగలపై విలవిల్లాడాడు.ఇది గమనించిన విద్యుత్ సిబ్బంది, స్థానికులు అప్రమత్తమై అతడిని కిందకు దించారు.అప్పటికే అశోక్ శరీరంలోని పలు భాగాలు తీవ్రంగా కాలిపోవడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు స్థానికులు ప్రయత్నించారు.అయితే ప్రభుత్వ 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ అంబులెన్స్‌లో కరీంనగర్‌కు తరలించారు.అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు, గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఆరోపించారు.మరమ్మతు పనులు చేపట్టే ముందు లైన్ ఇన్స్పెక్టర్ (ఎల్‌సీ) తీసుకున్నారా లేదా అని స్థానిక లైన్ ఇన్స్పెక్టర్ ఆనందరావును నిలదీశారు. ఎల్‌సీ తీసుకుని ఉంటే విద్యుత్ సరఫరా ఎలా జరిగిందని ప్రశ్నించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు,విద్యుత్ శాఖ అధికారుల బాధ్యతపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## జగిత్యాల జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యునిగా గిన్నెల శ్రీకాంత్ నియామకం

**కోరుట్ల, జూన్ 15 ప్రజాజ్యోతి** బీజేపీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యునిగా కోరుట్లకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు గిన్నెల శ్రీకాంత్ నియమితులయ్యారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావు నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గిన్నెల శ్రీకాంత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, గిన్నెల శ్రీకాంత్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న సీనియర్ నాయకుడని, జిల్లా కార్యవర్గ సభ్యునిగా మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు గిన్నెల శ్రీకాంత్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గ సభ్యునిగా అవకాశం కల్పించిన ఇందూరు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసన్, జిల్లా ఉపాధ్యక్షుడు తుక్కారం గౌడ్, రాష్ట్ర నాయకులు ఏలేటి



నరేందర్ రెడ్డి, రుద్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్‌తో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్, గందే నవీన్, మాడవేణి నరేష్, కోరుట్ల మండల అధ్యక్షుడు అంబల్ల సుదర్శన్, సంకు నరేందర్, బోలిశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట ప్రీ స్కూల్ విద్యపై అవగాహన కార్యక్రమం

**గొల్లపెల్లి జూన్ 15 (ప్రజాజ్యోతి )**గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామం లో చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రీ స్కూల్ విద్య అని అంగన్వాడీ సిబ్బంది పేర్కొన్నారు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున గ్రామంలోని తల్లిదండ్రులకు ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అంగనివాడి టీచర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటల ద్వారా విద్య పోషకాహారం ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు చిన్నారుల మేధో వికాసం సామాజిక నైపుణ్యాలు పెంపొందించడంలో ప్రీ స్కూల్ విద్య కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు



# తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడికి ప్రభుత్వ అండ ఎప్పుడు?

## -- 70 ఏళ్ల దివ్యాంగుడు మల్లారెడ్డి ఆవేదన



రాయికల్,జూన్ 15 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొని యువత, విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం కల్పించిన ఉద్యమకారుడు,రెండు సంవత్సరాల క్రితం కాలు కోల్పోయిన దివ్యాంగుడు మల్లారెడ్డి నేడు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. 70 సంవత్సరాల వయస్సు దాటినా, దివ్యాంగుడిగా జీవనం సాగిస్తున్నప్పటికీ ఆయనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం లేదా పెన్షన్ అందకపోవడం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ ఉద్యమ సమయంలో రాయికల్ ప్రాంతంలో ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో మల్లారెడ్డి కీలక పాత్ర పోషించినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర సాధన కోసం అనేక కార్యక్రమాలు నిర్వహి ంచి ప్రజలను ఉద్యమం వైపు ఆకర్షించిన ఆయన, ప్రస్తుతం వృద్ధాప్యం మరియు దివ్యాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని, ముఖ్యంగా మల్లారెడ్డికి తక్షణమే దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతున్నారు. ఉద్యమ సమయంలో సమాజం కోసం సేవలందించిన వ్యక్తి నేడు సహాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి మల్లారెడ్డి పరిస్థితిని పరిశీలించి తగిన సహాయం అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టే క్రమంలో ఉద్యమకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా దుగ్గెల వీరేశం

- ఘనంగా ఉపసర్పంచుల ప్రత్యేక సమావేశం
- సమస్యల పరిష్కారం, హక్కుల సాధనే లక్ష్యం
- నూతన కార్యవర్గానికి సంపూర్ణ మద్దతు



బీర్‌పూర్, జూన్ 15 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీల ఉపసర్పంచులందరూ కలిసి సోమవారం నాడు శ్రీకృష్ణ సంఘం నర్సింహులపల్లి వద్ద ప్రత్యేకంగా సమా వేశమయ్యారు. మండలం లోని ఉపసర్పంచుల అందరి సంక్షేమానికి, గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వామ్యం పెంపొందించుకో వడానికి ఈ ఫోరం కృషి చేయనుందని సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన హక్కుల సాధన కోసం మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా దుగ్గెల వీరేశం (గ్రామం: మంగేళ) ఉపసర్పంచు లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకునా న్రు.అదేవిధంగా ఫోరం నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నారపాక రమేష్ (ఇంద్రానగర్), ప్రధాన కార్యదర్శిగా తరాల మల్లేశం (కొల్వాయి), కోశాధికారిగా బొక్కల నాగరాజు (కొల్వాయి), మరియు సలహాదారులుగా శీలం లింగయ్య (తుంగూర్) ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నికకు, తీర్మానానికి మండలంలోని ఉపసర్పంచులందరూ హాజరై తమ పూర్తి మద్దతును తెలుపుతూ సంతకాలు చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయు ధ్యేయం

- యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ
- టి యు డబ్ల్యు జే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్



మెట్ పల్లి, జూన్ 15,ప్రజా జ్యోతి: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని టీ యు డబ్ల్యు జే ఐజేయు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు.సోమవారం రోజున మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించిన సందర్భంగా అధ్యక కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ...జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా ఐజేయు సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్,రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపండి



కొడిమ్యాల, జూన్ 15,(ప్రజాజ్యోతి): మండలం పూడూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం 'అమ్మ మాట--అంగన్వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 3 నుంచి 5 ఏళ్ల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం అందించి చిన్నారుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# పోలీస్ కళా బృందంచే అవగాహన సదస్సు

కొడిమ్యాల, జూన్ 15,(ప్రజాజ్యోతి):జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కూడలి వద్ద సోమవారం రాత్రి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవ గాహన సదస్సు నిర్వహించారు. ఆటపాటలు, సందేశాత్మక ప్రదం ర్శనల ద్వారా సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు, ట్రాఫిక్ నిబం ధనలు, మత్తు పదార్థాల వినియె ాగం వల్ల కలిగే దుష్పరి ణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దొంగ బాబాలను నమ్మి మోసపోవద్దని, శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.



## ఆరేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి: కౌన్సిలర్ కొండ అరుణ

- ఘనంగా 'అమ్మ మాట--అంగన్‌వాడీ బాట' కార్యక్రమం

కొత్త పిల్లలకు అక్షరాభ్యాసం, అవగాహన ర్యాలీ



**జగిత్యాల టౌన్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** ఆరేళ్లలోపు పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని జగిత్యాల మున్సిపల్ 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ-లక్ష్మణ్ పిలుపునిచ్చారు. 'అమ్మ మాట--అంగన్‌వాడీ బాట' కార్యక్రమ లో భాగంగా సోమవారం జగిత్యాల ప్రాజెక్టు అర్బన్ మూడవ సెక్టార్ పరిధిలోని 48వ వార్డు గంజి రోడ్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ.. మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపడం ద్వారా ఆటపాటలతో కూడిన నాణమైన ప్రాథమిక విద్య లభిస్తుందన్నారు. దీనితో పాటు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం, క్రమం తప్పకుండా జరిగే ఆరోగ్య పరీక్షలు మరియు ఇతర సంక్షేమ సేవలు చిన్నారులకు అందుతాయని వివరించారు. తల్లిదండ్రులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను అంగన్‌వాడ ల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు పునాది వేయాలని సూచించాం ు.అక్షరాభ్యాసం - ర్యాలీ:కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో కొత్తగా చేరిన చిన్నారులకు కౌన్సిలర్ అరుణ అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం తల్లులు, చిన్నారులు, కిశోర బాలికలతో కలిసి వార్డు వీధుల్లో 'అంగన్‌వాడీ బాట'పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప రాణి, అంగన్‌వాడీ టీచర్లు తిరుమల దేవి, షాహిన్ సుల్తానా, రిజ్వానా బేగం, శ్రీదేవిలతో పాటు స్థానిక తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జగిత్యాల పశుసంవర్ధక శాఖలో బదిలీల పర్వం: డా. నరేష్‌కు వీడ్కోలు.. డా. రామచంద్రుడికి ఘన స్వాగతం!

**జగిత్యాల టౌన్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా పశు సంవర్ధక శాఖలో బదిలీపై వెళ్తున్న సహాయ సంచాలకులు (ఏడీ) డా. బోనగిరి నరేష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సహాయ సంచాలకులు డా. రామచంద్రుడికి తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ (టిఎన్‌జీవీఏ) ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న డా. బోనగిరి నరేష్‌కు శాఖ తరపున జ్ఞాపికను అందించి వీడ్కోలు పలకగా, నూతన ఏడీ డా. రామచంద్రుడికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. ప్రకాష్ మాట్లాడుతూ.. డా. నరేష్ శాఖ అభివృద్ధికి అందించిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం నూతన సహాయ సంచాలకులు డా. రామచంద్రుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో శాఖాభివృద్ధికి అధికారులు, సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో



తెలంగాణ ఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షులు మిరియాల నాగేందర్ రెడ్డి, టిఎన్‌జీవీఏ జిల్లా అధ్యక్షులు ఎం. ఆనంద్, జిల్లా కార్యదర్శి ఎం. గణేష్, కార్యాలయ సూపరింటెండెంట్ అశోక్, టిఎన్‌జీఓఎస్ ఉపాధ్యక్షులు రవీందర్, శ్రావణి, శైలజ పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజ్‌కుమార్, కోశాధికారి రమణ, అసోసియేట్ అధ్యక్షులు రాజేష్, మాజీ అధ్యక్షులు పూర్ణచందర్, ఇతర కార్యవర్గ సభ్యులు, శాఖ ఉద్యోగులు పాల్గొని నూతన ఏడీకి తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని ప్రకటించారు.

## ఆశలతో వచ్చే బాధితులకు న్యాయం చేయండి: అధికారులకు కలెక్టర్ ఆదేశం




**జగిత్యాల టౌన్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, వాటిని సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఆశలతో ప్రజావాణికి వస్తారని పేర్కొన్నారు. అధికారులు తమ శాఖల పరిధిలోకి వచ్చే ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించాలని, క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అర్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 71 వినతులు వచ్చాయి. వీటిని ఆయా శాఖల అధికారులకు బదిలీ చేస్తూ, త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ అధికారి ప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్లు, మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ప్లేస్‌మెంట్ల జోరు..

- రూ.4 లక్షల ప్యాకేజీతో 17 మందికి ఉద్యోగాలు
- ప్లేస్‌మెంట్లలో నాచుపల్లి జేఎన్టీయూహెచ్ మరో మైలురాయి

**కొడిమ్యాల, జూన్ 15,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో మరోసారి ప్రతిభ చాటారు. హైదరాబాద్‌కు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.4 లక్షల వేతన ప్యాకేజీ లభించనుంది. గత మార్చి 23న కళాశాల ప్రాంగణంలో రాత పరీక్ష, రెండు సాంకేతిక రౌండ్లు, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూతో కూడిన నాలుగు దశల ఎంపిక ప్రక్రియ నిర్వహించగా, తుది ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఒకే సంస్థలో ఒకేసారి 17 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం కళాశాల చరిత్రలో తొలిసారని యాజమాన్యం తెలిపింది. ఈ విజయానికి కృషి చేసిన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ బి. సతీష్ కుమార్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరసింహ అభినందించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలతో క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు.

